సేవలో చేయూత వాహనం

- దివ్యాంగులు, వయోవృద్ధులకు ప్రత్యేక వాహనం
- సేవల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 155326

కాజీపేట అర్బన్: ఆపద, అత్యవసర సమయాల్లో దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం చేయూత వాహనం ఉచిత సేవలందిస్తోంది. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెండేళ్ల క్రితం చేయూత సేవలను ప్రారంభించారు. ఈ క్రమంలో హనుమకొండ కలెక్టరేట్‌లో చేయూత వాహనం అంటుబాటులో ఉంటోంది. టోల్‌ఫ్రీ నంబర్ 155326 కాల్ చేస్తే అవసరార్థుల చెంతకు వచ్చి చేయూతను అందిస్తోంది.

దివ్యాంగులు, వయోవృద్ధులకు చేయూత

దివ్యాంగులు, వయోవృద్ధులు ఆరోగ్య, ఆపదలో అవసరార్థమై చేయూత వాహనం అందుబాటులో ఉంది. వాహనంలో ఫస్ట్ ఎయిడ్ కిట్, స్ట్రెచర్ సౌకర్యం ఉంది. వయోవృద్ధులు, దివ్యాంగులకు సేవ చేయడంతో పాటు అనాథలు, అభాగ్యులను అనాథాశ్రమల్లో చేర్పించేందుకు చేయూత వాహనం తోడ్పడుతోంది.



కలెక్టరేట్ వద్ద ఉన్న చేయూత వాహనం

'చేయూత'ను వినియోగించుకోవాలి



వయోవృద్ధులు, దివ్యాంగులు చేయూత వాహనం సేవలను వినియోగించుకోవాలి. ఉచిత సేవలకు టోల్‌ఫ్రీ నంబర్ 155326 కు కాల్ చేస్తే చాలు చేయూత టీం తక్షణమే స్పందించి సేవలందిస్తుంది. దివ్యాంగులు, వయోవృద్ధులకు ఆరోగ్య అవసరాలతో పాటు అత్యవసర సమయాల్లో అనాథలు, వయోవృద్ధులను ఆశ్రమాల్లో చేర్పించేందుకు ఈ వాహనం తోడ్పడుతోంది.

– జయంతి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా అధికారి

దేశభక్తిలో మహిళలు మమేకం కావాలి

వరంగల్ చౌరస్తా : మహిళలు ఇంటిని సరిదిద్దడంతో పాటు దేశ భక్తిలో మమేకం కావాలని సంస్థ ప్రతినిధి డాక్టర్ గజ్జుల సౌమ్య అన్నారు. ఆదివారం వరంగల్ చౌరస్తాలోని కె. కన్వెన్షన్ హాల్‌లో సేవికా సమితి విజయ దశమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాలికలు యష్టి, యోగ్చాప్, అభినయ గీతాలు, ఏకపాత్రాభినయం చేసిన కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సౌమ్య మాట్లాడుతూ నేటి కాలంలో మహిళల ప్రాముఖ్యత, లింగబేధ విషయాలను వెల్లడించారు. రాష్ట్ర సేవికా సమితి ప్రాంత సహ కార్యవాహిక పాలగుమ్మి భాస్కర లక్ష్మి మాట్లాడుతూ సంఘటిత కార్యాల ద్వారా విజయాలను సాధిస్తామన్నారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపకులు డాక్టర్‌జీ ఆత్మనిర్భర భారత్ గుర్చి వివరించారు. కార్యక్రమంలో మాగంటి అరుణ, వరంగల్ జిల్లా కార్యవాహిక మద్దాల అర్చన, హనుమకొండ జిల్లా కార్యవాహిక సముద్రాల కవిత, ప్రాంత అధికారిని జ్యోతక్క, పూర్వ వరంగల్ సంఘ చాలిక జ్యోతిర్మయి పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ సౌమ్య

క్లుప్తంగా

నేడు, రేపు తాగునీటి సరఫరా బంద్

వరంగల్ అర్బన్ : ధర్మసాగర్ రిజార్వాయర్ వద్ద 60 ఎంఎల్‌డీ మోటార్లలో తలెత్తిన సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు సోమ, మంగళవారం రెండు రోజుల్లో తాగునీటి సరఫరా బంద్ ఉంటుందని బల్దియా ఎస్‌ఈ సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలో, అదే ప్రాంతంలోని విలీన గ్రామాల్లో రెండు రోజుల పాటు బంద్ ఉంటుందని, ఆయా ప్రాంతాల ప్రజలు అంతరాయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎంపీని కలిసిన ఉత్సవ కమిటీ సభ్యులు



ఖిలా వరంగల్ : రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను ఆదివారం నరకాసురవధ ఉత్సవ కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో ఎంపీని మరుపల్లి రవి కలిసి శాలువా కప్పి నరకాసుర వధ కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 19న వరంగల్ ఉర్సుగుట్ట రంగలీల మైదానంలో నిర్వహించే కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీని కలిసిన వారిలో రవి, గౌతం, రామ్మూర్తి, కొమురెల్లి, మోహన్, అన్న కుమారస్వామి, శివ, రాము, సతీష్, ద్రౌపతి, సురేష్ ఉన్నారు.

దళిత శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ ఎన్నిక

వరంగల్ చౌరస్తా : వరంగల్ లక్ష్మీపురం, గిర్మాజీపేట దళిత శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం లక్ష్మీపురంలో జరిగిన సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వహకులు వెల్లడించారు. గౌరవ ప్రతినిధులుగా కార్పొరేటర్లు ఓని స్వర్ణలత, బాలిన సురేశ్, చింతాకుల అనిల్ కుమార్, గౌరవ అధ్యక్షుడిగా బాషపాక సదానందం, పోలెపాక సుధాకర్, సలహాదారులుగా కొమ్ము జ్ఞానోదర్, పోలెపాక గోపి, మంద శ్రీనివాస్‌లు ఎంపికయ్యారు. అధ్యక్షుడిగా గన్నారపు రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా పోలెపాక రమేష్,కోశాధికారిగా తడుగుల సంతోష్, ఉపాధ్యక్షుడిగా కొమ్ముల సుకుమార్, జాయింట్ సెక్రటరీగా రేపూడి భాస్కర్, జాయింట్ కోశాధికారిగా కొమ్ము రాజు, కార్యవర్గ సభ్యులు ఎంపికైనట్లు ప్రకటించారు.

రేషన్‌షాప్ డీలర్ల సంఘం మండల కమిటీ

వరంగల్ : వరంగల్ మండల రేషన్ షాప్ డీలర్ల సంక్షేమ సంఘం పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఆదివారం కాశిబుగ్గలో సంఘం ప్రధాన కార్యదర్శి కుసుమ రాజేందర్ గృహంలో అధ్యక్షుడు గజ్జి గోవర్ధన్ సమక్షంలో ఎన్నుకున్నారు. సెప్టెంబర్ 28న జరిగిన ఎన్నికల్లో వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గజ్జ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా కుసుమ రాజేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే. ఆదివారం జరిగిన సమావేశంలో చీఫ్ అడ్వైజర్‌గా బండి లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా మడిశెట్టి కొమురయ్య పటేల్, సదానందం(సాగర్), ముఖ్య సలహాదారులుగా జి.గోపాల్‌రావు, సోమేశ్వర్, జాయింట్ సెక్రటరీలుగా రాజ్‌కుమార్, భద్రయ్య, కోశాధికారిగా బస్వరాజు సాంబయ్య, ప్రచార కార్యదర్శి షబ్బీర్, ఆర్గనైజర్‌గా లలిత, కుమారస్వామి, ఇంతియాజ్, లలిత్, ఆయేషా, రవూఫ్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఎమ్మెల్యే దొంతికి పరామర్శ



కాజీపేట రూరల్ : హనుమకొండలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గృహంలో ఆయనను ఆదివారం కాజీపేట రైల్వే జేఏసీ నాయకులు పరామర్శించారు. ఇటీవల మాధవరెడ్డి తల్లి కాంతమ్మ మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపినట్లు రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ తెలిపారు. పరామర్శించిన వారిలో రైల్వే జేఏసీ చైర్మన్ నర్సింగరావు, వైస్ చైర్మన్లు శ్రీనివాస్, పి.రమేష్, ఎస్.లక్ష్మీనారాయణ, కో కన్వీనర్లు జి.భాస్కర్, రాజలింగం ఉన్నారు.

హసన్‌పర్తి : గుండెపోటుకు గురై మృతి చెందిన 55వ డివిజన్ బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నమిండ్ల రవీందర్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆదివారం పరామర్శించారు. కోమటిపల్లిలోని రవీందర్ పార్థివదేహాన్ని సందర్శించి పూలవేసి నివాళులర్పించారు. అలాగే బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, విక్టర్ బాబు, లక్ష్మణ్, రవీందర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

నివాళి

నయింనగర్ : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు బియ్యాల జనార్దన్‌రావు జయంతి సందర్భంగా ఆదివారం కేయూ జంక్షన్‌లో ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వెంకటేశ్వర్ రెడ్డి, ఉదయ్‌కిరణ్, కుమార్ రెడ్డి, రాజ్‌కుమార్, వెంకటేశ్ నివాళులర్పించారు.

గాజా పునర్నిర్మాణానికి పాటుపడాలి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

న్యూశాయంపేట : గాజా పునర్నిర్మాణానికి ప్రపంచ దేశాలు సాయం అందించి ఆదుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం వరంగల్ నగరంలోని పోచమ్మమైదాన్ ఇస్లామిక్ సెంటర్‌లో జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో గాజా జీనోసైడ్-పునర్నిర్మాణం అనే అంశంపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ప్రసంగించారు. జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ మజీద్ సోయబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇజ్రాయిల్ దాడుల కారణంగా 67వేల మంది అమాయక మహిళలు, చిన్నారులు మరణించారని, లక్షల మంది గాయపడ్డారన్నారు. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారన్నారు. ఇజ్రాయిల్ హమాస్ యుద్ధం ప్రపంచంలోనే అత్యంత వినాశకర ప్రాంతాల్లో ఒకటిగా మార్చిందన్నారు. మానవతా దృక్పదంతో పాలస్తీనా గాజాలో తిరిగి పౌరులు సాధారణ జీవితం కొనసాగేలా అంతర్జాతీయ సంస్థలు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వీసీకే పార్టీ అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్, ప్రొఫెసర్ తిరునహరి శేషు, ప్రభాకర్ గౌడ్, భారత్ బచావ్ నుంచి వెంగళరెడ్డి, డాక్టర్ రాజ్ మహ్మద్, అబ్దుల్లా, ఫిలిప్‌లాజరస్, మహ్మద్ నసీర్ అహ్మద్ ప్రవీణ్‌కుమార్, కార్పొరేటర్ సురేష్‌జోషి, ముజాహిద్ ఇర్ఫాన్, అబ్దుల్ హన్నన్, సయ్యద్ సుభానుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న వక్తలు

ఉర్దూ సాహిత్యం, భాషాభివృద్ధికి కృషి చేయాలి

న్యూశాయంపేట : వరంగల్‌లో ఉర్దూ సాహిత్యం, భాషాభివృద్ధి కోసం అందరు కలిసికట్టుగా కృషి చేయాలని ఇస్లామియా డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బహదర్ అలీ పిలుపునిచ్చారు. ఆదివారం వరంగల్ మండిబజార్‌లో గుల్షన్-ఏ-అదబ్ వరంగల్ ఆధ్వర్యంలో ప్రసిద్ధ ఉర్దూ కవి హమీద్ అక్సీ రచించిన తాజా పుస్తకం అకస్-హయాత్ ఆవిష్కరణ-ముషాయిరా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు హమీద్ అక్సీ రచించిన పుస్తకం జీవన అనుభవాలను, మానవ సంబంధాలను, సామాజిక వాస్తవాలను ప్రతిబింబిస్తుందని కొనియాడారు. ప్రముఖ కవులు అక్బర్‌జియా, మసూద్ మిర్జా మహాషర్, అమీరుద్దీన్, గౌసుద్దీన్, దావుద్ మక్సూదీ, సిరాజుద్దీన్, మహ్మద్ సర్వర్(మున్నాభాయ్) ఇస్మాయిల్ జబీ, మహ్మద్ సాజిద్, రియాజ్ రహమాన్, అన్వర్, మునవర్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



మహాసభల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జీపీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ నాయకులు

హన్మకొండ: మహబూబాబాద్ జిల్లా గార్లలో రెండు రోజుల పాటు జరుగనున్న తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ హనుమకొండ జిల్లా గౌరవాధ్యక్షుడు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ రాంనగర్‌లోని యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైన ఈ మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ నెల 24, 25 తేదీల్లో యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సభకు జీపీ ఎంప్లాయిస్, వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాకయ్య, పల్లె రామన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బండ సాంబయ్య, జి.విజయ పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

- కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ వై.వెంకయ్య



ఇరుజట్ల మధ్య హోరాహోరీగా సాగుతున్న క్రీడలు

మామునూరు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ వై. వెంకయ్య సూచించారు. ఖిలావరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి క్రీడామైదానంలో కేయూ స్పోర్ట్ విభాగం ఆధ్వర్యంలో వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సునీల్‌రెడ్డి సహకారంతో రెండు రోజులుగా నిర్వహిస్తున్న క్రీడాపోటీలు ఆదివారం వివిధ జిల్లాల మధ్య హోరాహోరీగా సాగాయి. ముఖ్యఅతిథిగా వెంకయ్య హాజరై వాగ్ధేవి డైరెక్టర్స్ సీహెచ్. సుదర్శన్ రెడ్డి కలిసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించి పోతున్న గ్రామీణ క్రీడలపై విద్యార్థులు మక్కువ పెంచుకొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీపతి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్‌లు, పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వాలని వినతి

కాజీపేట : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని కోరుతూ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఏఐసీసీ పరిశీలకులు నవజ్యోతి పట్నాయక్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో పరిశీలకుడిని కలిసి దాదాపు మూడు దశాబ్దాలుగా పార్టీకి తాను అందిస్తున్న సేవలను పేర్కొంటూ వినతి పత్రం అందించారు.

ఏఐసీసీ అబ్జర్వర్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

హన్మకొండ : ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ హనుమకొండ నాయకులు కలిశారు. ఆదివారం హనుమకొండలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కరాబు రాజేశ్వర్‌రావు, మండల సమ్మయ్య, తాళ్ళపల్లి సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని పార్టీ పరిస్థితులను వివరించారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

సాక్షి, నెట్‌వర్క్ : అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతీ ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో అధికా రులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాజీపేట : సోమిడిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ రవీందర్ యాదవ్



హన్మకొండ చౌరస్తా : మచిలీబజార్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న పులి రజనీకాంత్



హసన్‌పర్తి : చుక్కలు వేస్తున్న శివకుమార్



ఖిలావరంగల్ : తూర్పుకోటలో పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ సువర్ణ



హనుమకొండ : టీవీ టవర్ కాలనీలో పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ నల్ల స్వరూపారాణి



కాజీపేట అర్బన్ : చుక్కలు వేస్తున్న రాజీవ్‌గృహకల్ప కమిటీ అధ్యక్షుడు సమ్మయ్య



కాజీపేట రూరల్ : రైల్వే కాలనీలో..

సీజేఐపై దాడికి యత్నం సరికాదు

వరంగల్ : భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడికి యత్నం సరికాదు అని సీపీఐ ఎంఎల్ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన ఎల్‌బీ నగర్‌లోని కార్యాలయంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి 'అంతరిస్తున్న ప్రజాస్వామిక హక్కులు'అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి రాజ్యాంగ, ప్రజాస్వామిక వ్యవస్థలపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, అధికార ప్రతినిధి గంగుల దయాకర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గట్టి కృష్ణ, జిల్లా అధ్యక్షుడు జక్కుల తిరుపతి, సారంగపాణి, కుమార్, ప్రదీప్, సమ్మయ్య, మహేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

తప్పిపోయిన విద్యార్థిని అప్పగింత

కాజీపేట రూరల్ : కాజీపేట జీఆర్పీ పోలీసులు రైలులో తప్పిపోయిన ఇంటర్ ఫస్టియర్ విద్యార్థినిని ఆదివారం అప్పగించారు. కాజీపేట జీఆర్పీ సీఐ వి.నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని హైదర్‌నగర్, నందమూరి నగర్‌కు చెందిన గంప మహాలక్ష్మి భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌లో తప్పిపోయింది. ఈ మేరకు సికింద్రాబాద్ ఎస్‌బీ కార్యాలయం నుంచి కాజీపేటకు సమాచారం వచ్చింది. రైలులో అనుమానాస్పదంగా ఉన్న మహాలక్ష్మిని జనగా మకు చెందిన గుంటపల్లి కృష్ణ అనే ప్రయాణికుడు విద్యార్థినిని గమనించి కాజీపేట రైల్వే స్టేషన్‌లో అప్పగించాడు. జీఆర్పీ స్టేషన్‌కు తరలించి విద్యార్థినిని వివరాలు అడిగి ఫోన్‌చేసి తల్లిదండ్రులను పిలిపించి అప్పగించినట్లు ఆయన తెలిపారు.

బీఆర్ భగవాన్‌దాస్‌కు ఘన నివాళి



బీఆర్ భగవాన్‌దాస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

హన్మకొండ చౌరస్తా : కమ్యూనిస్టు యోధుడు బీఆర్ భగవాన్ దాస్ 22వ వర్ధంతి సందర్భంగా ఆదివారం హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల జంక్షన్‌లోని ఆయన విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. నగరానికి తాగునీరు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎస్సారెస్పీ ప్రాజెక్టు రావడానికి భగవాన్ దాస్ చేసిన కృషి మరిచిపోలేనిదని కొనియాడారు. నివాళులర్పించాన వారిలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ వెంకట్రామ్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్ శ్రీమన్నారాయణ, మాజీ కార్పొరేటర్లు రమేశ్, స్వామిచరణ్, సీపీఐ నాయకులు జ్యోతి, కరుణాకర్, భగవాన్‌దాస్ తనయులు డాక్టర్ రాజసిద్దార్థ, లెనిన్, అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

రామన్నపేట : ఆర్యవైశ్యులంతా రాజకీయంగా ఎదగాలని, ఐకమత్యంతో ఉండి మన హక్కులకై పోరాటం చేయాలని ఆర్యవైశ్య పోరాట సమితి(ఏసీపీఎస్) జాతీయ నాయకుడు ప్రేమ్ గాంధీ పిలుపునిచ్చారు. ఆదివారం ఆర్యవైశ్యపోరాట సమితి జిల్లా సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవం వరంగల్ ఏవీవీ విద్యాసంస్థలో ఘనంగా నిర్వహించారు. వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రేమ్‌గాంధీ మాట్లాడుతూ వైశ్యకులస్తుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా దారారపు సంతోష్, కోశాధికారిగా నాగమల్ల సతీష్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఏవీవీ విద్యాసంస్థలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందజేశారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

వరంగల్ : సమాచార హక్కు వారోత్సవాల్లో భాగంగా చైతన్య సమితి ఆధ్వర్యంలో ఆదివారం కాశిబుగ్గలోని అనాథ ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సాదుల పూర్ణచందర్ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా కన్వీనర్ చిమ్మని లత జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 13న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. నయీంనగర్ మాతా బార్ ప్రాంతంలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, కొత్తూరు, మార్కెట్, కుమార్‌పల్లి, తోటబడి ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

ఉద్యోగం కోసం ప్రపంచంతో పోటీ పడాలి



వరంగల్ : నిరుద్యోగ యువకులు ఉద్యోగాల కోసం ప్రపంచంతో పోటీ పడి పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని ఏనుమాముల ఎస్సైలు ఎం.రాజు, డీ.రాజులు అన్నారు. ఆదివారం గ్రేటర్ పరిధిలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగాలపై అవగాహన సదస్సును కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా వారు విచ్చేసి నిరుద్యోగులకు విద్యార్థులకు ఉద్యోగాలు, ఉపాధిపై అవగాహన ఇస్తూ కొన్ని సూచనలు సలహాలు చేశారు. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వినీత్, కల్పనలను ఎస్సైలు శాలువాలతో సన్మానించారు.

సంక్షిప్త సమాచారం

ఆర్టీసీ ఎండీని కలిసిన సంఘం నేతలు



హన్మకొండ : ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డిని ఆర్టీసీ అద్దె బస్సు యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు లక్కం ప్రభాకర్, వరంగల్ రీజియన్ అధ్యక్షుడు మారిపల్లి రాంరెడ్డి, సంఘం ప్రతినిధులు ఆదివారం హనుమకొండలోని ఆర్టీసీ వరంగల్ రీజియన్‌లో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కలిసిన వారిలో సంఘం నాయకులు సదానందం, హబీబుద్దీన్, ఫర్వేజ్, కె.భాస్కర్‌రెడ్డి, వెంకన్న, టి.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.రాంబాబు, పి.శ్రీనివాస్ ఉన్నారు.

సన్మానం

హనుమకొండకు వచ్చిన టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డిని వరంగల్ రీజియన్ ఆర్టీసీ స్టాల్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతనిధులు సన్మానించారు. ఆదివారం హనుమకొండ ఆర్టీసీ వరంగల్-1 డిపోలో ఆర్టీసీ ఎండీని అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

పేదలకు సేవ చేయడం అభినందనీయం

వరంగల్ చౌరస్తా : పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయమని ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు గట్టు మహేశ్‌బాబు అన్నారు. ఆదివారం రామన్నపేట ఆర్యవైశ్య సత్రంలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్యశిబిరాన్ని మహేశ్ బాబు హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తి సమాజంలో అత్యంత కీలకమని, పేదల కోసం క్యాంపులు నిర్వహించడంపై వైద్యులను అభినందించారు. కార్యక్రమంలో వైద్యుడు కొమురవెల్లి రాకేశ్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు గంప అమర్‌నాథ్, కొంరవెల్లి రాంచందర్, గట్టు అరవింద్, పడిశాల నాగరాజు, నర్సలింగం, సోమలింగం, యాదగిరి, సోమ రామయ్య, తాటికొండ చక్రపాణి, పాల్గొన్నారు.

'శ్వేతార్క'లో లక్ష గరిక పూజలు

కాజీపేట : కాజీపేట 62వ డివిజన్ విష్ణుపురిలోని స్వయంభు శ్రీశ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో ఆదివారం స్వామి వారికి లక్షగరిక పూజలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో పండితులు దేశ సౌభాగ్యసిద్ధి, రైతు క్షేమాన్ని కోరుతూ మానస సరోవరం నుంచి భక్తులు తెచ్చిన పవిత్ర జలంతో స్వామి వారికి సహస్రాధారలతో అభిషేకం నిర్వహించారు.